# పొందికైన పొదుపు కథ!

పవని నిర్మలప్రభావతి

ట్రెయిను జోరుగా పోతోంది. కంపార్టుమెంటులో ఎక్కువగా వుంది ప్రయాణీకుల గోల. ఉన్న విద్యార్థులలో నూ, ఆ పాతికేళ్ళ యువకుడు మాత్రం అట్టే వాగేస్తున్నాడు. సినిమాలతో మొదలైన అతగాడి ఉపన్యాసం పొదుపు ఉద్యమం దాకా వచ్చేసింది. మరేం చేయాలో లేక, పక్కనే కూర్చుని ఉన్న పెద్దమనుష్యుడొకరు. విలువను బట్టి ఓపికతో "ఊఁ" కొడుతున్నారు.

'ఏదైనా కొంత డబ్బు, రాబడిలోనుంచి ఆదా చెయ్యటం. ఆ చేసినదాంతో తమ కుటుంబానికుపయోగించే సరుకులు కొనటం లాటి పనులు మన గృహిణులూ, గృహస్థులూ నేర్చుకోవాలండీ!" ఆ పండితాన్నిచ్చి అతను అలసటగా ముఖం కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. అందాకా పరధ్యానంగా పడుకుని ఉన్న నా వారు, ఉలిక్కిపడ్డట్టుగా నా కేసి చూశారు.

'విన్నావా? అతగాడి మాటలు?" అన్నట్టుగా వున్నాయి ఆ చూపులు. అంతటితో ఆగక, చూపులనుండి చిన్న చిరునవ్వు రేఖ తొంగిచూసింది. ఆ చిరునవ్వులో కోటి అర్థాలు కనిపించాయి. నాకు ఒక్కసారిగా ఉక్రోషం ముంచుకువచ్చింది. ముఖం పక్కకు తిప్పుకున్నాను. నవ్వేనవ్వు

మాటలు నిజాలుకీ వుప్పుకతోనే పూర్వజన్మ సంస్కారం వల్ల బట్ట వచ్చే అలవాట్లు మన అంత స్వభావానికి బాహ్య సంకేతాలు — కొన్ని పాతే కొలమానాలు.

## ఆడవారూ – అలవాటూ

అలవాట్ల విషయంలో ఆడవాళ్ళకీ పగళ్ళైనా సరే అంటూ ఆడవాళ్ళనే నిన్ననటం సాహసమైనా - సహజంలో వినమునవలి.

అలవాట్లు మానటం అటుంచి – (జయించడం అంటే పెద్దమాటలూ – అందుకోవలసిన ఈ లెలూ – మట్టుకోకుండా) వాటిని చక్కగా మార్చుకోవటం ఎంతైనా అవసరం. మనం మన అంగాన్ని ఎంత శ్రమపడి చక్కగా తీర్చిదిద్దుకుంటామో అలాగే మన అలవాట్లు కూడా అంత సొగసుగా తీర్చి దిద్దుకోవటం అవసరం.

అలవాటు తీర్చి దిద్దుకోడంవల్ల దైహికంగా, మానసికంగా సౌందర్యపోషణ వేగవుంటుందని నా సలహా!

—సరళ★

బిగబంతోనే ఆపుకుంటూ నాకూ అటు కేసి తిరిగారు. తిప్పుకున్నానే కాని నాలో ఆలోచనలు మాత్రం మావారి నవ్వులోని అంతరార్థంలోకి వెళ్ళిపోయినై!

ఒక్కసారిగా గడిచిన కాలంలోకి — విద్యార్థిని దశలోకి వెళ్ళిపోయాను.

ఇంటరు పరీక్షలు వ్రాసి మూడు నెలలైంది! ఓరోజు సాయంత్రం, అన్నయ్యా, నేనూ హఠాత్తుగా ఓ నిర్ణయానికొచ్చాము. మా హాస్టలు ఖర్చులకు పంపే నాన్నగారిని మెప్పించాలి అని! నాన్నగారికి డబ్బు పొదుపు చెయ్యటానికుండే తాపత్రయంలో నాలుగోవంతు దేవుడి మీద వున్నా, ఆయనీపాటికి హిందూదేశంలోని యోగీశ్వరులలో అగ్రగణ్యులయ్యేవారు! అలాటి నాన్నగారి మెప్పు సంపాదించాలి అంటే, డబ్బు ఆదా చేసి పట్టుకెళ్ళాలి! కాని ఎలా? నాన్నగారికి చదువుకునే రోజుల్లో లెక్కలో ఎన్ని మార్కులొచ్చేవో తెలీదు కాని, మా ఇద్దరికీ నెలకయ్యే ఖర్చులు, అణా పైసలతో లెక్క కట్టి, సరీ పంపేవారు డబ్బు!

"పైఖర్చులకేమీ ఉంచటంలేదు ఎలా అమ్మా?" అంటూ అమ్మదగ్గర జాయింటుగా వాపోయాము నేనూ, అన్నయ్యా!

"మీలాంటివాళ్ళే వస్తారేమో దానికి! ఇక్కడేనా కొత్త సుఖపెట్టడం ఎల్ల? బస్తీలో వుంటూ, చదువుకునే పిల్లలకు, గీగీచి లెక్కకట్టి పంపించకుంటే, ఓ పది రూపాయలు ఎక్కువ పంపిస్తే ఏంపోయిందీ?" అంటూ అమ్మ అంతర్యుద్ధం ప్రకటించింది.

రూపాయికి తగినట్టు, లెక్క తేల్చి అమ్మకు చివాటు ఇచ్చేసి మా ఇద్దరికి నెలకో పదరూపాయల అదనంగా శాంక్షన్ చేశారు నాన్నగారు! సెలవులైపోయి తిర్నాళ్ళ, కాలేజీలకు వచ్చేముందు, "చూడండి పిల్లలూ! మీ అమ్మ ఇష్టపడిగా నాతో పోట్లాటం చేస్తున్నా, ఆదా చెయ్యటం అంటే ఏమిటో అసలు తెలుసుకోలేరు! పంపించిన డబ్బంతా ఖర్చు చేసుకోటమే కాదు—పొదుపు చెయ్యటం గ్రహించాలి... ఇక బండెక్కండి!" అంటూ డబ్బు అన్నయ్య చేతికిచ్చేశారు నాన్నగారు.

నాన్నగారికి ఆదా చేసి డబ్బు ఇస్తే, మేము కృతకృత్యులం అయిపోతాము క్షణంలో!

"అయితే ఎలారా అన్నయ్యా! డబ్బు మిగిల్చేదెట్లా? అసలే నాకు ఖర్చు హెచ్చేమో?" అన్నాను విసిగి - ఎందుకొచ్చిన పోరాటం బాబూ ఇది అనుకుంటూ!

"ఏముందీ? స్వంత ఖర్చులు తగ్గించుకుందాం!" అన్నాడు అన్నయ్య హుందాగా!

"అంటే సినిమాలా?" అన్నాను ఠక్కున వచ్చిపోతూ

"నేను ట్యూషన్లు మానుకుంటాను. మరి దూరం కలిసి వెళ్ళే సినిమాలు. నువ్వు నాగని కోసారి కాలేజీలో దానాలు చేసే చందాలూ మానుకోవాలి!"

"ఎందుకొచ్చిన పొదుపురా అన్నయ్యా ఇది! ఏదీ ఒద్దులే!" అన్నాను చిరాకుగా:

'ఛ! ఛ! అవాచ్యాలు పలుకబోకు. దేశం నలుమూలలా పొదుపు ఉద్యమం సాగిపోతూవుంటే, నీ, నా ఆమాత్రం త్యాగం చెయ్యలేకుంటే ఎందుకీ మానవజన్మ?" అన్నయ్య ఉపన్యాసకుడి ముఖం పెట్టేశాడు. అలాగే చూస్తూ ఊరుకుంటే, వాడిక మాట్లాడటం ఆపడు!

"అయితే ఈ మూడు నెల్లలోనూ, మనమేమో ఎక్కువగా ఆదా చేస్తే ఓ పదిహేను రూపాయలు మిగులుతాయి. ఆ కొంచెం పట్టుకెళ్ళి నాన్నగారికిస్తే ఏమంటారు? అన్నాను.

"అందుకే అమ్మడూ! నిన్ను చిన్నప్పటినుండి ముద్దుగా "మొద్దూ' అని పిలిచేది! పిచ్చి, చెల్లాయీ! ఈ మూడు నెల్లలోనూ నాన్నగారిచేత, ఏదో ఖర్చు పేరిట ఏభై రూపాయిలేనా తెప్పించమూ? అవి మిగిలించి, ఆదా చేసి నాన్నగారికిద్దాం! ఏమంటావ్?" అన్నయ్య ధీమాగా అన్నాడు.

"నాన్నగారి దగ్గర్నుంచా? ఏభై రూపాయలా?" అన్నాను ఆశ్చర్యంగా!

"ఊఁ" అన్నాడే గాని అన్నయ్య ముఖంలో కూడా రంగులు మారిపోతాయి! అదిగో మొన్న మొన్ననే జరిగిన సంఘటన నా బుర్రలో తళుక్కున మెరిసింది!

"మ్యాటినీకి వెళ్దాం' అని వెళ్ళిన అన్నయ్య అరగంటలో తిరిగిరావటంచూసి ఆశ్చర్యపోయాను.

రూంలోకొచ్చి కుర్చీలో కూలబడిపోతూ "అమ్మాయ్ బుకింగ్ దగ్గర రష్ ఎదురుగా పోయాలని టిక్కెట్లు దొరకలేదు!" అన్నాడు దిగాలుగా! వాడిముఖం చూస్తుంటే నాకే

# ★ పొందికైన పొదుపు కథ! ★

[illegible] "పోనీపో ఉందిలేరా అన్నయ్యా!" అన్నాను ఓదారుస్తూ! కానీ తర్వాత ఎలా? అనే సమస్య ఎదురైంది! కాస్త తేరుకున్న తర్వాత అన్నయ్యే చెప్పాడు ఉపాయం.

"ఈ నెలలో ఒచ్చినవన్నీ ఖర్చయిపోయ్యేట్లే! ఏ ఒక్కటీ మిగలకున్నా ప్రాణాపాయం సంభవిస్తుంది. ఏదో ఖర్చులయినాయని నాన్నగారిని మరో పదిరూపాయలు అదనంగా పంపించమని రాస్తాను... ఏం?" అన్నాడు అన్నయ్య! తలూపాను.

నాన్నగారి దగ్గర్నుంచి సుముఖంగానే జవాబు వచ్చింది. కానీ చివర "పోయిన నెలలో అయిన ఖర్చుల వివరాల పట్టిక వ్రాసి పంపు! అల్లాగే డబ్బు పంపిస్తాను" అని వ్రాశారు నాన్నగారు.

మూడు రోజులు, రాత్రింబగళ్ళు ఏకాగ్రంగా ఆలోచించాము లిస్టు అంతా తయారయింది. కానీ అన్నయ్య పోగొట్టుకున్న పదిరూపాయలలో ఐదురూపాయలు ఎలా ఖర్చు వ్రాయాలో బుర్ర బద్దలుకొట్టుకున్నా తోచలేదు. ఉండి ఉండి అన్నయ్యకో మంచి అయిడియా వచ్చింది. "టూత్ పేస్టు" అని వ్రాసి ఎదురుగా ఆరు రూపాయలు బిల్లు వేశాడు నాన్నగారికి ఈ తరం వ్రాస్తూ.

"ఈ నెలలో మా స్టూడెంట్సుకు "మెడికల్ టెస్టు" జరిగింది. డాక్టరు గారు టూత్ పేస్టు వాడమని మాకు చెప్పారు. అందువల్ల ఖర్చు కొంత ఎక్కువగానే అయ్యింది. చాలా చాలా విచారిస్తున్నాము." అంటూ వ్రాసి వినిపించాడు.

పళ్ళు తోముకోటం మొదలెట్టిం దగ్గర నుంచీ వేపపుల్ల ఉపయోగించే నాన్నగారు, అంత ఎక్కువగా దీన్ని గురించి ఆలోచించరు లెమ్మనుకున్నాను బాగుందన్నాను.

మూడో రోజు పోస్టులో నాన్నగారి దగ్గర్నుంచి, ముందు మా బాధ్యతల్ని గురించి డబ్బు ఆదా చేయవలసిన పద్ధతులను గురించీ ఎనిమిది పేజీల ఉత్తరం వచ్చింది. ఖంగున నాన్నగారు వ్రాసిన నోటీస్ చదువుకున్నాం అన్నయ్యా! ఇలా వుంది:

N. B. నీ పట్టిక అంతా బాగుంది. కానీ "టూత్ పేస్టు" ఎదురుగా ఆరు రూపాయలు ఖర్చు చేశావు. దానిని బట్టి చూస్తే, పోయిన నెలలో భోజనానికి బదులు మీరిద్దరూ "టూత్ పేస్టు" తిన్నట్లుగా కనిపిస్తున్నది. మరెప్పుడూ అలాంటి అనవసరపు పనులు చెయ్యొద్దు. రెండు రోజుల్లో మన పల్లయ్యగారి వెంకన్న చేత [illegible] వేపపుల్లలు (రెండు నెలలా ఇరవై రోజులకు గానూ) కోసి, ఓ చిన్నడబ్బాలో కప్పికలు అక్కడికి పంపుతున్నాను, చేర చూసుకునేది!"

ఎట్లాగో డబ్బైతే వచ్చిందిగానీ. నాన్నగారు మెత్తగా అంటించిన చురక మాత్రం బాగా జ్ఞాపకం ఉండిపోయింది.

ఈ ఆలోచనే అన్నయ్యకూడా వచ్చిందిలావుంది. తిన్నగా కోలుకుని, "ఎల్లాగో నే చూస్తాలే అమ్మయ్!" అంటూ బయటికి వెళ్ళిపోయాడు. మర్నాడు అన్నయ్య నాన్నగారికి ఉత్తరం రాశాడు. మహాబలిపురం పిక్నిక్కు తప్పనిసరిగా వెళ్ళాలి, ఓ యాభై రూపాయలు పంపించమని!

"పరీక్ష రోజుల్లో ఎక్స్‌కర్షన్ లేమిటో! కాలవైపరీత్యం!" అని రాసి, ఏ గ్రహబలం వలనో ఏభైరూపాయలూ పంపించారు నాన్నగారు.

ఆ మూడు నెలల్లోనూ అష్టకష్టాలూ పడి, అనుకున్నదానికంటె. ఎక్కువగానే కూడబెట్టాం! మొత్తం మేము "ఆదా" చేసిన డబ్బు డెబ్బై ఐదురూపాయలు తేలింది. బ్రహ్మానందపడ్డాం! మర్నాడు ఊరికి బయలుదేరుతాం! ఆరోజు సాయంత్రం నాకో దుర్బుద్ధి పుట్టింది.

"అన్నయ్యా! ఉత్తినే డబ్బు పట్టుకెళ్ళేకంటె, ఇంట్లో ఏదైనా సామాను ఒక్కటి కొనకూడదా? ఏవైనా వస్తువులుగా తీసికెడితేనో?' అన్నాను.

'ఛేప! పాపాల భైరియా!" అన్నాడు అన్నయ్య!

డబ్బు చేతపుచ్చుకు బజార్లో పడ్డాం! ఆ షాపు కీపర్ కొత్తగా వచ్చిన "వైట్ మెటల్" సామాను చూపించాడు. కళ్ళు జిగేలు మంటూన్న ఆ సామాను చూస్తూ మైమరచిపోయాము. టీసెటూ, మంచెంబూ నేను కొంటున్నాను. "భవదీయులు ఉద్యోగంలో చేరివా. ఓ కారియర్ అంటూ ఉండొద్దా?" అంటూ కారియర్ తీసుకున్నాడు అన్నయ్య! కొత్తగా రావటమూ. బోణీకూడా మాదిలావుంది, షాప్ కీపర్ మహాఆనందంతో సామానులూ అవి మచ్చలు పడకుండా తుడవటానికి క్లాత్. ఏదో పాడరూ. బిల్లూ చేతికిచ్చాడు. బిలు చూస్తూ ఓక్క క్షణం పరలోకంలోకి వెళ్ళాము ఇద్దరమూ! ఎనభై రెండు రూపాయలు! అందాకా అయింతర్వాత చివరకు తీసే ఎలా? బిల్లు చెల్లించి, సామానుతో బండిలో కూర్చున్నాం. సంతృప్తి మాత్రం బాగావుంది ఇద్దరిలో! ఊరికి వచ్చి సామాను చూపిస్తూ. మేమెంత జాగ్రత్తగా డబ్బు ఆదా చేశామో, చెబుతూ వుంటే నాన్నగారు పొంగిపోయారు. చిన్న తమ్ముడూ, చెల్లాయీ నిద్రాహారాలు అవరోధాలు మానుకు ఊళ్ళోవాళ్ళకు అవి చూపించారు! ఊరు ఊరంతా అంతా మంచి పల్లెటూరు కావటంవల్ల ఆకాశానికెత్తేశారు మమ్మల్నిద్దర్నీ!

టీచర్: ఎల్లప్పుడు ఎదుట వారి తప్పులను చూపేవారి నేమంటారు?

రాము: "టీచర్లు" అంటారండీ.

సావిత్రి పెనుకొండ

నిగనిక్కన ఆ సామానులు తిరిగాయి ఎక్కువగా వాడితే చెడిపోతాయని సదుద్దేశ్యంతో ఓ చెక్కపెట్టెలో పెట్టి తాళం వేశాను టీసెటూ వగైరాలను! కాలంతో బాటు మనుష్యుల్లో కూడా ఎన్నో మార్పులు వస్తుంటాయి! నాకు పెళ్ళయింది! మూడు నెలలకు ట్రెయిన్ పోతూంటే నా ఎదురుగానే అన్నయ్య కోతలు కోస్తున్నాడు." ఆ "వైట్ మెటల్" సామానకోసం అవసరం పడింది. దాచిందంత చేసె బావగారూ! అయాచితంగా చెల్లాయికూడా పంచేసుకుందాక్కు!" అంటూ! నాకు చిర్రెత్తుకొచ్చింది! ఏం చేస్తాను? కొత్త పెళ్ళికూతుర్ని కావటంతో, స్త్రీ సహజమైన సిగ్గుచేత ఆప్టే అన్నయ్యతో దెబ్బలాడలేకపోయాను కాని ఆ తర్వాత మావారికి వప్పచెప్పేశాను. అందులో అన్నయ్య గొప్పతనమేమీ లేదని, అంతా నా తెలివితేటలే అనీ! చిరునవ్వునవ్వి ఊరుకున్నారు వారు వింటూ!

అత్తారింటికి వెళ్ళేముందు రోజువరకూ "నా కారియర్ నేనే ఉంచుకుంటాలే!" అంటూన్న అన్నయ్య హఠాత్తుగా ఆరోజు సాయంత్రం వెళ్ళే బావగారి ముందు "అమ్మాయ్ ఎక్కువ కష్టపడకు నువ్వే అంత సామానూ నువ్వే పట్టుకెళ్ళు!" అనటంతో, అన్నయ్యలోని ఆ నిస్వార్థపు తత్వానికి కళ్లనీళ్ళు తిరిగాయి! కొత్తకాపురం పెట్టిన తర్వాత కాస్త సమయం చిక్కక "వైట్ మెటల్" సామాన్లు పెట్టె తియ్యటానికి వీలు చిక్కలేదు. ఆరోజు ఆదివారం! తీరిగ్గా అన్నీ చూచి ఆనందించాలనే ఉద్దేశ్యంతో మా శ్రీవారు తాళం తెరిచి పుచ్చుకున్నారు మావారు పెట్టె మూత తీసి ఆశ్చర్యంగా చూస్తూ ఉండి

(55-వ పేజీ చూడండి)

## ★ రాజధాని కబుర్లు ★

(5-వ పేజీ తరువాయి)

ప్రయత్నం జరగాలి. నిశ్శబ్దానికి విలువుంటుందిగాని, అది ప్రయోజనకారి కాగలిగిన అవకాశాలు పరిమితం. రంగస్థల నాటకాల్లో నటన సంభాషణలవల్ల నేకాక నటీనటుల 'నటనడిక' వల్లకూడా చూపించవచ్చు. ఈ రెండిటి లక్షణాలు వేరు. రెండింటిని జోడించడంవల్ల చాలా ప్రమాదాలుంటాయ్.

నాటక వారంలో హైదరాబాదు నుంచి ప్రచారమైన నాటకాల్లో శ్రీ బుచ్చిబాబు రచించిన 'ఆత్మవంచన' ఒకటి. రంగస్థల నాటకంలో చివర రాణి (శ్రీమతి వి. ఎస్. రమాదేవి) రాజశేఖర్ (శ్రీ ఎన్. మురళీకృష్ణ) టీ కప్పులో విషం ఉంచబోతుంది. విషపు పొట్లం తీసి, కప్పులో వేయబోయి, తన ప్రయత్నం విరమించుకుంటుంది. రాజశేఖర్ తర్వాత ఆత్మహత్య చేసుకుంటాడు, ప్రేక్షకులందరికీ ఈ హత్యా ప్రయత్నం సంగతి తెలుసు. ఈ 'కథాభాగం' శ్రోతల కందిఉండేదు. ఈ భేదంవల్ల నాటకాన్ని అర్థంచేసుకోడంలో, రాణి పాత్రశీలంలో ప్రేక్షకులకు, శ్రోతలకు పరస్పర భిన్నమైన అభిప్రాయాలు కలిగి ఉండాలి. ఆనాటి కార్యక్రమంలో ఇదో పెద్ద పొరపాటు. 'రాజశేఖర్ రేడియోలో విషాద సంగీతం వింటూన్నాడు' అని వ్యాఖ్యాతచేత చెప్పించడంలో కూడా పెద్ద పొరపాటు చేశారు నిర్వాహకులు. అది విషాద సంగీతం అని చెబితేగాని తెలియని స్థితిలో ఉందా ఆ సంగీతం?

అదీ గాక ఆ రంగంలో 'రేడియో ట్యూన్ చేయనా?' అన్న మాట రాజశేఖర్ చేత పలికించడం జరిగింది తర్వాత.

ఈ లోపాలను మినహాయిస్తే — 'ఆత్మవంచన' చాలా బాగుంది. ఎన్. మురళీకృష్ణ, డి. రాజేశ్వరరావు, అప్పారావు, శ్రీనివాసమూర్తి, రమాదేవి, సులోచనా రాణి ప్రభృతుల నటన సమయోచితంగా ఉంది. బందావారి 'చిత్రనళీయం' ప్రదర్శనను గురించి ఎంత తక్కువ రాస్తే, అంతమంచిది ఎంతమంది ప్రేక్షకులొచ్చారో ఆనాడు అంత ఆశాభంగం కల్గించింది అది.

ఆవారంలో ఆలిండియా రేడియో ప్రసారంచేసిన అద్భుతమైన కార్యక్రమాల్లో శ్రీ పి. వి. ఎల్. వి. ప్రసాదరావు అష్టావధానం కార్యక్రమం ఒకటి. శ్రీ పంజీవయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, అనెపూ రామకృష్ణారావు, ఎన్. సి. ఎస్. వెంకటాచార్యులు, చలమచర్ల రంగాచార్యులు, దివాకర్ల వెంకటావధాని, బోయి భీమన్న, కుక్కల వెంకటేశ్వర రావు గారలు శ్రీ ప్రసాదరావు ప్రతిభను క్షుణ్ణంగా పరిశీలించి, అభినందించారు. విజ్ఞుల ప్రశంసలనందిన కార్యక్రమం అది.

### అనర్థ లేఖావళి

స్వామీ అనర్థానందులు ఈ వారం ఈ విధంగా ఆగ్రహించారు.

"తప్పు లెన్నువారు తమతప్పు లెరుగరు. మా గ్రాంథిక భాషను వెక్కిరించితిరి గదయ్యా! 'మక్కాం కొండ' యందు పాండవులు పదమూడు వత్సరములు వనవాసమున కేగిరని గొట్టు చెప్పితిరి! శాసన సభా మందిరమున నల్లులబాధ గలదని సభ్యు లెవ్వరునూ ఎన్నడునూ అనలేదంటిరి. నీకేమి దెలియును. ఒకనాడొక సభ్యుడు ఫిర్యాదు చేయుచుండగా మా కర్ణములతో మేము వింటిమి. ఆగ్రహమున మా లేఖిని వణకుచున్నది."

ఈ తప్పులు దొర్లినందుకు స్వాములకు, ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పుకొనక తప్పదు కదా? కాని - తప్పులు చేయువారు తప్పులెన్న తగరా? స్వామీజీ వచ్చే వారం నుంచి మళ్ళీ రాస్తారీ లేఖలు - ఈ వారం ఈ క్షమాపణ మాని. ★

### గమనిక

గత సంచిక (13-4-60) లోపైపు అట్టపై ఫోటో—తీసినవారు ఎస్. రామకృష్ణ; ఈ సంచిక, లోపైపు అట్టపై ఫోటో తీసినవారు శ్రీపాద వెంకన్న అని గ్రహించ ప్రార్థన.

## పొందికైన పొదుపుకథ

(45-వ పేజీ తరువాయి)

పోయారు! దూరంగా ధీమాగా నిల్చునివున్న నేను నవ్వుకున్నాను. అలాంటి వస్తువుల్ని వారు జన్మలో చూశ్శొరు కాబోలు అనుకుంటూ!

మెల్లిగా తమాయించుకొని ఒక్కొక్కకప్పూ సాసరూ తీసి కిందపెట్టడం మొదలెట్టారు వారు నవ్వులో ఉక్కిరి బిక్కిరౌతూ! ఈ సారి నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను! ఇనుమూ కాదు - ఇత్తడీ కాదు. ఏదో లోహం! పది పన్నెండేళ్లుగా ఉపయోగించకుండా మూలపడేసిన కంచుసామానులా మచ్చలు పడివున్నాయి. అక్కడక్కడా నన్ను వెక్కిరిస్తూ ఒక్కో తెల్లమచ్చ! అన్నయ్య కారియర్ అసలదేం లోహమో కూడా అంతు పట్టలేదు! పెట్టితీసిచూడాడు కాబోలు! అన్నయ్య కారియర్ వద్దన్న దాన్లో అంతర్యం నాకు బోధపడింది! బండి ఎక్కేముందు నా పొదుపరితనాన్ని గురించి నాన్నగారు చెప్పినమాటలు గుర్తుకొచ్చాయి కాబోలు, ఎదురుగా ఆ సామాను చూస్తూ విరగబడి నవ్వుతున్నారు వారు! కళ్ళనీళ్ళు కాల్వలు కట్టాయి అవమానంతో బాధతో! పొంగివచ్చే నవ్వు ఆపుకుంటూ నన్ను ఓదార్చారు మావారు!

ఎప్పుడైనా "డబ్బు ఇబ్బందిగావుంది"ని వారు అంటే, పొరబాటుగా, "నా చేతికివ్వండి, నే పొదుపుచేసి ఆదాచేస్తాను" అంటానా బింకంగా!

"నీకు పుణ్యంవుంటుంది. నువ్వు ఆదా చెయ్యకుండావుంటే, పొదుపు చేసినంత ఫలం!" అంటారు వెక్కిరిస్తూ.

"ఇదో! స్టేషన్ వచ్చింది. బాబును లేపు!" అంటూన్న వారి పిలుపుతో, నిద్రమత్తులో నుంచీ, జరిగిపోయిన సంఘటనల తాలూకు స్మృతిపథంలోనుంచి ఇవతలకు వచ్చాను. ★

